VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 15-10-2023 | సంపుటి : 06 | సంచిక : 47 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.జి సృజన





గోనెగండ్ల అక్టోబర్ 14 విభారే న్యూస్ ప్రతినిధి :- కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలో గోనెగండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన్న కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మిగనూరు శాసనసభ్యులు కె.చెన్నకేశవ రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు. పలు సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులను కోరారు. జర్నలిస్టు సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టుల బృందం. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి మీ సమస్యలను తెలుపుతాను అని హామీ ఇచ్చారు. గవర్నమెంట్ హాస్పటల్ లో సిబ్బంది కొరత ఉంది డ్యూటీ లో డాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు విరి పై చేర్యలు తీసుకొని హాస్పిటల్ ను పై స్థాయికీ పెంచి 24/7 వైద్యం అందిచాలని జిల్ల కలెక్టర్ ను కోరడము జరిగింది.

## వచ్చే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం తప్పదు

### జగన్ తీరుతో విసిగిపోయిన ఎపి ప్రజలు
### బాబుకు వస్తున్న ఆదరణతో తట్టుకోవడం లేదు
### కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు
### మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమ

విజయవాడ,అక్టోబర్14 : వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి గుణపాఠం చెబుతారని, సీఎం జగన్ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని మాజీమంత్రి, టిడిపి నేత దేవినేని ఉమ అన్నారు. ప్రజలంతా చంద్రబాబు వైపే చూస్తున్నారు. చంద్రబాబును అక్రమంగా



అరెస్టు చేశారన్న విషయం జనానికి కూడా అర్థమైందని దేవినేని ఉమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై దేవినేని ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..సకల శాఖ మంత్రి మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఒళ్లు బలిసి, కొవ్వెక్కి మాట్లాడుతున్నాడు. మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ నేతలు ఎవరు బలుపుతో మాట్లాడినా అంతరంగం జగన్మోహన్‌రెడ్డిదే.టీడీపీ అధినేత చంద్రబాబుకి మద్దతుగా హైదరాబాద్‌లో వినూత్న కార్యక్రమం 'లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్' ఐటీ ప్రొఫెషనల్ చేస్తుంటే వారిని అడ్డుకోవడం దారుణం, దుర్మార్గం ఈ చర్యలను నేను ఖండిస్తున్నాను. ట్విట్టర్లో మంత్రి కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఒక సైకో కోసం తెలంగాణలో పోలీసులు ఎందుకంత అత్యుత్సాహం చూపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చంద్రబాబు నాయుడు దగ్గర మంత్రిగా పనిచేసిన వారే. ఖండాంతరాల్లో చాలా దేశాల్లో చంద్రబాబు నాయుడు కోసం సంఘీభావ కార్యక్రమాలు జరుగుతున్నాయి. బావ కళ్ళల్లో ఆనందం చూసిన మొద్దు శీనుకు ఏం గతి పట్టింది చూశాం. బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని దేవినేని అన్నారు.

## 'డీఎస్సీపై గుడ్ న్యూస్' అని మంత్రి బొత్స అన్నారు.. ఎక్కడ ఆ శుభవార్త?: గంటా శ్రీనివాసరావు

విశాఖ: అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ.. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ హామీల వర్షం కురిపించారని..అధికారంలోకి వచ్చి 4 ఏళ్లు దాటినా వాటిని నెరవేర్చలేదని తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరో రెండు మూడు రోజుల్లో 'డీఎస్సీపై గుడ్ న్యూస్' అని మంత్రి బొత్స చెబుతున్నారన్నారు. ఆ రెండు మూడు రోజులు అయిపోయాయని.. మరి గుడ్ న్యూస్ ఎక్కడ? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ తీరుపై ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాసరావు విమర్శలు గుప్పించారు."నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారు? టెట్ ఎప్పుడు నిర్వహిస్తారు? రాత పరీక్ష ఎప్పుడు? పోస్టులు భర్తీ ఎప్పుడు చేస్తారు? ఎన్నికలు పూర్తయ్యే సమయానికి ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయగలరా?

# చంద్రబాబుకు జైల్లో ఆరోగ్య సమస్యలు

### ఆరోగ్యంపై కుటుంబ సభ్యుల ఆందోళన
### జైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్ తీరుపై లోకేశ్ ఆగ్రహం
### ములాఖత్‌లో భేటీ అయిన లోకేశ్,భువనేశ్వరి, బ్రాహ్మణి





రాజమండ్రి,అక్టోబర్14: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నారనిజైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్‌ను టీడీపీ నారా లోకేష్ ప్రశ్నించారు. శనివారం నాడు చంద్రబాబుతో నారా లోకేష్, భువనమ్మ ములాఖత్ అయ్యారు. ములాఖత్ అనంతరం ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికను చూపించి చంద్రబాబు అనారోగ్యంపై డీఐజీ రవి కిరణ్‌ని నిలదీశారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ఓ పక్క స్పష్టంగా నివేదిక ఉన్నప్పటికీ....ప్రజలను తప్పుదోవ పట్టించేలా డీఐజీ ప్రకటనలు ఇవ్వడాన్ని లోకేష్ నిలదీశారు. చంద్రబాబుకు సౌకర్యాలపై అధికారులకు వైద్యులు సూచన చేసి 48 గంటలు దాటినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఒక మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఇంత దారుణంగా వ్యవహరిస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీ హైడ్రేషన్ బారిన పడిన చంద్రబాబును చల్లని వాతావరణంలో పెట్టాలని వైద్యుల సూచిస్తే.. ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వైద్యుల సూచనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు అనారోగ్యంపైనా దాచిపెట్టడం, డాక్టర్ నివేదికలు తొక్కిపట్టడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లోకేష్ ప్రశ్నలకు ఎలాంటి సమాధానం చెప్పకుండా ములాఖాత్ సమయం అయిపోయింది వెంటనే వెళ్లాలని ఆఎఉ రవి కిరణ్ దురుసుగా వ్యవహరించారని నారా లోకేష్ ఆయన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. శనివారం చంద్రబాబుతో తెలుగుదే శం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నారా భువనేశ్వరి, తెలం గాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్ అయ్యా రు. ఈ సందర్భంలో చంద్రబాబును చూసి నారా భువనేశ్వరి, లోకేష్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే నారా లోకేష్, భువనేశ్వరి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మానసికంగా చంద్రబాబు స్ట్రాంగ్‌గా ఉన్నా....ఆరోగ్య సమస్యలపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. అక్టోబర్ 6 తేదీ నుంచి ములాఖత్‌లో ఆరోగ్యంగా కనిపించిన చంద్రబాబు.. నేడు వీక్‌గా కనిపించడంపై కుటుంబ సభ్యులు బాధ పడుతున్నారు. గత ములాఖత్ నాటికి, నేటికి చంద్రబాబు లో చాలా మార్పు వచ్చినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మాజీ మంత్రులు జవహర్, పీతల సుజాత మీడియాతో మాట్లాడారు. జైలులో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం క్షీణించందన్న ఆవేదనతోనే లోకేష్, భువనేశ్వరిలు మీడియాతో మాట్లాడలేదు. చంద్రబాబుకు ఏదైనా హాని జరిగితే జగన్ ప్రభుత్వం బాధ్యత వహించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వైద్య పరీక్షల కోసం రాజమండ్రి సెంట్రల్ జైలుకి ప్రభుత్వ ఆస్పత్రి చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్లు సూర్యనారాయణ, సునీతాదేవి చేరుకున్నారు. చంద్రబాబుకు జైలులో వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై దుష్ప్రచారం

### అనుమానం ఉంటే కోర్టుకు వెళ్లండి
### చీప్ ట్రిక్స్ ప్లే చేయవద్దన్న మంత్రి బొత్స



విజయనగరం,అక్టోబర్14 : చంద్రబాబునాయుడుకి అనారోగ్యం పాలయితే కోర్టులో పిటీషన్ వేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారంమంత్రి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..చంద్రబాబుకి అనారోగ్యమని నాకు ఫోన్లు చేయిస్తూ చీప్ ట్రిక్స్ ప్లే చేయిస్తున్నారు. చంద్రబాబు తప్పు చేశారన్న ఆధారాలతోనే రిమాండ్‌లో ఉన్నారు. తప్పు చేయలేదను కుంటే కోర్టులో నిరూపించుకోవాలి. టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆ పార్టీ నేతలపై మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. అనుకూల మీడియాలో చంద్రబాబుకు అనుకూల కథనాలు ఇవ్వడం సరికాదని హితవు పలికారు. రాజమండ్రి జైల్లో చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. విజయనగరంలో మంత్రి బొత్స శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఒకవేళ చంద్రబాబు అనారోగ్యంగా ఉన్నారని కుటుంబసభ్యులు భావిస్తే కోర్టును ఆశ్రయించాలని సూచించారు. జిమ్మిక్కులతో చంద్రబాబు ఇన్నాళ్లు కేసుల నుంచి తప్పించుకుంటూ నెట్టుకొచ్చారని చెప్పారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును ఆధారాలతో అడ్డంగా దొరికిపోయారు. ఆధారాలు సేకరించాకే చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారని మంత్రి బొత్స పేర్కొన్నారు. ఇప్పుడు అరెస్టైయి జైల్లో ఉండటంతో అనారోగ్యమంటూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ నేతలు చంద్రబాబుకు అనారోగ్యమని దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తనకు చంద్రబాబు అభిమాని ఫోన్ చేసి ఏడవడం, ఓ ఛానల్ టెలికాస్ట్ చేయడం చూస్తే ఇది జిమ్మిక్ అని తెలుస్తోందన్నారు.అది ఓ ఛానల్ టెలికాస్ట్ చేయడం జిమ్మిక్ కాదా. సానుభూతి కోసం టీడీపీ నేతలు ఏపీ ప్రభుత్వంపై, జైలు అధికారులపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి బొత్స పేర్కొన్నారు.విశాఖపట్నంకు రాజధాని తరలింపుపై మీడియా సమాధానాలు అడిగితే దాట వేశారు. విశాఖకు మైన్ గేటు నుండే వస్తాం. దొడ్డి దారిన రావలిసిన అవసరం మాకు లేదని బొత్స సత్యనారాయణ తెలిపారు.

## చంద్రబాబుకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### చంద్రబాబును అరెస్టు చేసిన విధానం సరికాదు
### బీజేపీ ఏపీ రాష్ట్రాధ్యక్షురాలు పురందేశ్వరి



విజయవాడ,అక్టోబర్14: చంద్రబాబు నాయుడికి జైల్లో ఆరోగ్య భద్రత కల్పించాల్సిన బాధ్యత ఏపీ ప్రభుత్వంపై ఉందని బీజేపీ ఏపీ రాష్ట్రాధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన విధానం సరికాదన్నది తమ అభిప్రాయమన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో వాస్తవం ఎంతుందో తేల్చాల్సింది కోర్టులే అన్నారు. ఇప్పుడు చంద్రబా బుపై కేసులు కోర్టుల్లో ఉన్నాయి కాబట్టి.. సబ్ జుడిస్ కిందకు వస్తాయ ని వ్యాఖ్యానించారు. నారా లోకేశ్‌తో కలిసి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో భేటీ కావడంపై స్పందించిన ఆమె.. లోకేష్‌కు అపాయింట్ మెంట్ ఎవరు ఇచ్చారన్నది ఇప్పుడు అప్రస్తుతమన్నారు. అమిత్ షా అపాయింట్ మెంట్ ఇచ్చారు లోకేష్ వెళ్లి కలిశారని అన్నారు. అమిత్ షాతో భేటీపై లోకేష్ ఏమి చెప్పారు అన్నది ఆయన్నే అడగాలని సూచించారు. అమిత్ షాను కలిసేందుకు రావాలని కిషన్ రెడ్డి నన్ను పిలిచారనీ లోకేష్ చెప్పాడు అది ఆయన్నే అడగాలన్నారు. చంద్రబాబు తప్పు చేశారా లేదా అనేది కోర్టు విచారణలో తెలుస్తుందన్నారు. మద్యంపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని పురందేశ్వరి ఆరోపించారు. కేంద్రం లెక్కల ప్రకారం ఏపీలో 24శాతం మంది మద్యం తాగుతున్నారని తెలిపారు. క్రిసిల్ సర్వే ప్రకారమైతే అది 33శాతంగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్‌హెచ్ఎస్ లెక్క ప్రకారం కోటీ 29 లక్షల మంది, క్రిసిల్ లెక్క ప్రకారం కోటీ 80 లక్షల మంది మద్యం తాగుతున్నారని తెలిపారు. అయితే రాష్ట్రంలో కేవలం 40 లక్షల మందే మద్యం తాగుతున్నట్టు ఏపీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని విమర్శించారు. 80 లక్షల మంది మద్యం తాగుతున్నారని తాను చెప్పానని.. తన ఆరోపణలు తప్పు అని నిరూపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా? అని సవాలు విసిరారు. మద్యం కంపెనీల యజమానుల పేర్లను ప్రజాక్షేత్రంలో పెట్టాలని డిమాండ్ చేశారు. మద్యం కంపెనీల యజమానులందరూ వైసీపీ వారేనని ఆరోపించారు

## ఈ ప్రాంతాలను తప్పక సందర్శించాల్సిందే: ప్రధాని మోదీ



దిల్లీ: ఉత్తరాఖండ్ లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ముగిసింది. పర్యటనలో భాగంగా ప్రధాని రాష్ట్రంలోని పలు పుణ్య క్షేత్రాలను సందర్శించారు.పర్యటనకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ లో షేర్ చేసిన ప్రధాని.. తన అనుభవాలను పంచుకున్నారు. అంతేకాకుండా, ఉత్తరాఖండ్‌లో ఆయన తరచూ సందర్శించే పవిత్ర క్షేత్రాల జాబితాను షేర్ చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలనైనా కచ్చితంగా సందర్శించాలని పౌరులను కోరారు.ఉత్తరాఖండ్‌కు తరచూ వెళుతుంటానని ప్రధాని మోదీ చెప్పారు. అయితే, రాష్ట్రంలోని పార్వతీ కుండ్ జగేశ్వర్ లను సందర్శించడం ఎంతో ప్రత్యేకమన్నారు. "ఉత్తరాఖండ్‌లోని ఏయే ప్రాంతాలను తప్పనిసరిగా చూడాలని నన్ను ఎవరైనా అడిగితే.. కుమావోన్ ప్రాంతంలోని పార్వతీ కుండ్, జగేశ్వర్‌లను తప్పక సందర్శించాల్సిందిగా కోరుతాను. ఎందుకంటే, ఆ ప్రాంతంలోని ప్రకృతి సౌందర్యం, దైవత్వం మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తాయి. వాస్తవానికి రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ప్రదేశాలు చాలా ఉన్నాయి. వీటిలో కేదార్‌నాథ్, బద్రీనాథ్ వంటి ఆలయాలు నాకు మరపురాని అనుభూతులు. ఎన్నో ఏళ్ల తర్వాత పార్వతీ కుండ్, జగేశ్వర్‌లను సందర్శించడం నాకెంతో ప్రత్యేకం" అని ప్రధాని పంచుకున్నారు. పిథోర్ గఢ్‌లోని పార్వతీ కుండ్ భారత్‌లోని అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇది ఒకటి.

## న్యాయానికి సంకెళ్లు' పేరిట మరో వినూత్న నిరసనకు తెలుగు దేశం పార్టీ పిలుపు

విజయవాడ,అక్టోబర్14: చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరిట తెలుగు దేశం పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు నారా లోకేశ్. ఆదివారం) 7 గంటలకు చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని నిరసన తెలపాలని లోకేష్ ప్రముఖ సామాజిక మాధ్యమం వేదికగా పిలుపునిచ్చారు. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అని నినదించండి అంటూ పిలుపు నిచ్చారు. అంతేకాదు చంద్రబాబును ఏపీ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ సందర్భంగా చేసిన వినూత్న నిరసనలను ప్రముఖ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయండి అంటూ పిలుపునిచ్చారు. ధర్మ పోరాటానికీ మద్దతుగా నిలవాలని లోకేష్ పిలుపు నివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. చంద్రబాబు ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్టు రాజమండ్రి ప్రభుత్వ వైద్యుల మెడికల్ రిపోర్ట్ ఇపుడు సంచలనం రేపుతోంది. మెడికల్ రిపోర్ట్ ను బటయపెట్టకుండా ఇప్పటి వరకు అంతా బాగుంది

# సంపాదకీయం

ఆదివారం 15-10-2023

## ఆర్థిక ప్రగతికి అడ్డంకి ప్రపంచ తాజా పరిణామాలు ..

కరోనా ప్రభావం నుంచి కోలుకునే సమయంలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రపంచ ఆర్థిక వృద్ధికి గుదిబండలుగా మారాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వెల్లడించిన ప్రపంచ ఆర్థిక వృద్ధి సూచన ఈ విషయమే స్పష్టం చేసింది. ముందు ముందు ప్రపంచ ప్రగతి మరింత దిగజారనుందని ఆ సంస్థ అంచనా వేసింది. అది మాత్రమే కాదు, ఆర్థికవేత్తల విశ్లేషణలు, దేశాలు, ప్రాంతాల పని తీరు కూడా ఈ విషయాన్నే తెలియజేస్తున్నాయి. ఎలా చూసినా ఆర్థిక తిరగోమనమే కానీ పురోగతి కనిపించటం లేదు. గత ఏడాది ప్రపంచ వృద్ధి రేటు 3.5 శాతం ఉండగా ఇప్పుడు మూడు, వచ్చే ఏడాది 2.9 శాతానికి తగ్గుతుందని ఐఎంఎఫ్ తాజాగా చెప్పింది. రెండు వేల నుంచి 2019 వరకు సగటు వృద్ధి రేటు 3.8 శాతం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఐరోపాలో పెద్ద దేశమైన జర్మనీ పురోగమనం సంగతి అటుంచితే.. తిరోగమనం లోకి దిగజారుతుందనే భయాలు నెలకొన్నాయి. ధనిక దేశాల వృద్ధి రేటు గతేడాది 2.6 శాతం ఉండగా ప్రస్తుత సంవత్సరంలో 1.5, వచ్చే ఏడాది 1.4 శాతానికి దిగజారుతుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి రేటు 4.1 నుంచి నాలుగు శాతానికి తగ్గుతుందని అంచనా. ఇవన్నీ కూడా ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే ఉంటే అన్న ప్రాతిపదిక మీద చెప్పిన మాటలు. ఉక్రెయిన్ సంక్షోభం కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. ఐఎంఎఫ్ తాజా అంచనాలను రూపొందించే సమయానికి ఇజ్రాయిల్–పాలస్తీనా సంక్షోభం ఊహలో కూడా లేదు. అమెరికా తన ఆయుధ పరిశ్రమలకు లాభాలను సమకూర్చేందుకు ప్రపంచంలో ఎప్పుడు ఏ మూలన చిచ్చు పెడుతుందో, అది అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలను ఎలా ప్రభావితం చేస్తుందో చెప్పలేము. ఇటువంటి స్థితిలో ఎగుమతుల మీద ఆశలు పెట్టుకున్న మనవంటి దేశాల పరిస్థితి అగమ్యగోచరం, దిగుమతులతో వాణిజ్య లోటు పెరుగుంది అన్నది వేరే చెప్పనవసరం లేదు. ఎగుమతుల్లో మిగులు ఉన్న చైనాకు వాణిజ్య మిగులు తగ్గవచ్చు తప్ప ఇప్పటికిప్పుడు లోటులో పడే అవకాశం లేదు. ఇక అమెరికా తన ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రపంచాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. వడ్డీ రేటును పెంచటంతో ప్రపంచంలోని డాలర్లన్నీ అమెరికాకు వెళ్లిపోతున్నాయి. డాలర్ విలువ పెరగటంతో అనేక దేశాల కరెన్సీలు తమ విలువను కోల్పోతున్నాయి. ఫలితంగా సగటు మనిషిపై పెద్ద భారాన్ని మోపుతోంది. 2022లో 8.7 శాతంగా ఉన్న ప్రపంచ ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతూ 2024లో 5.8 ఉంటుందని అంచనా. ఇది కూడా తక్కువేమీ కాదు. ఈ లెక్కన, ప్రపంచ ద్రవ్యోల్బణాన్ని రెండు శాతానికి పరిమితం చేయాలన్న లక్ష్యం అసలు ఎప్పటికైనా నెరవేరుతుందా? మన దేశంతో సహా అనేక దేశాలు తీవ్రమైన ఆర్థిక లోటు ఎదుర్కొంటున్నాయి. అమెరికాలో ఇది 8 నుంచి వచ్చే ఏడాదికి 7.4 శాతానికి, యూరప్‌లో అయితే 3.4 నుంచి 2.7 శాతానికి తగ్గుతుందని చెబుతున్నారు. మరోసారి ప్రపంచ మార్కెట్లో ఇంధన ధరల పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. ఎగుమతి దేశాలు తమను తాము కాపాడుకొనేందుకు ఉత్పత్తి, సరఫరాను తగ్గించాలన్న నిర్ణయం దిగుమతి దేశాలకు పెద్ద దెబ్బ. ఒకవైపు రష్యా ఇంధన ఎగుమతులపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించి దాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నాయి. రష్యా నుంచి యూరప్‌కు ఇంధన సరఫరా చేసే పైప్‌లైన్లను ధ్వంసం చేయించింది అమెరికాయే అనేది బహిరంగ రహస్యమే. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని తన ఇంధనాన్ని ఎక్కువ ధరలకు యూరప్‌కు అంటగట్టే కుట్ర దీని వెనక ఉందని అంతర్జీతీయ పరిశీలకు అనుమానిస్తున్నారు. తన స్వార్థమే తప్ప..తనను నమ్మిన దేశాలను నట్టేట ముంచటం అమెరికాకు ఆలవాటే. ఇప్పటికే యూరప్‌లోని ధనిక దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో సతమతమవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంత మేరకు తట్టుకోగలవు అన్నది ప్రశ్న. చివరకు సామాన్య ప్రజానీకం మీదే ఆ భారాలు మోపుతారన్నది వేరే చెప్పనవసరం లేదు. ఇప్పటికే ద్రవ్యోల్బణం పెరగటంతో వారు పొదుపు చేసుకున్న మొత్తాలు కరిగిపోయాయి. ప్రపంచమంతటా వాణిజ్యం నేల చూపులు చూస్తోంది. తగ్గుతున్న డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తిని తగ్గిస్తే నిరుద్యోగం మరింత ప్రబలుతుంది. ఫలితంగా గిరాకీ మరింత తగ్గి పరిస్థితి మరింతగా దిగజారుస్తుంది. ఇది ఆందోళన కలిగించే అంశం.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో నేటి నుండి ప్రారంభమైన శరన్నవరాత్రి మహోత్సవములు.

ఎమ్మిగనూరు అక్టోబర్ 14 విభారె న్యూస్.పట్టణంలో ఉన్న శ్రీమత్ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి 15.10.2023 ఆదివారం ప్రారంభమై శుద్ధ దశమి 23.10.2023 సోమవారం వరకు అంగరంగ వైభవంతో దేవి శరన్నవరాత్రి మహోత్సవములు జరుగును. ప్రతిరోజు ఉదయాన్నే శ్రీ వాసవి మాత, శ్రీ నగరేశ్వర స్వాముల వారికి అభిషేకం, అర్చన, అష్టోత్తరములు, అలంకారములు, వివిధ రకాల పూజలు నిర్వహించబడును. ప్రతిరోజు ఉదయం ఆర్యవైశ్య కుటుంబీకులచే పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణము లు నిర్వహించబడును. ప్రతిరోజు ఉదయము 10.30 ని.లకు లలిత సహస్ర నామావళి, ఉదయం 11 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అష్టోత్తర శతనామావళి వాసవి పూజా సమితి వారిచే నిర్వహించబడును.15 వ తేదీ ఆదివారము పసుపుతో, 16 – సోమవారము కుంకుమతో, 17 – మంగళవారము పూలతో, 18 – బుధవారము కమలం విత్తనాలతో,19 – గురువారం పచ్చని అక్షింతలతో,20 – శుక్రవారం లక్ష్మీగవ్వలతో,21 – సోమవారం గోమతి చక్రాలతో,22 – ఆదివారం చిన్న గాజులతో, 23 – సోమవారం కుంకుమతో అష్టోత్తర శతనామావళి జరుగును. 17.10.2023 మంగళవారం సాయంత్రం 6.30 గం.లకు నవ కన్యలకు (9 మందికి) కుమారి పూజ జరుపబడును. ఈ పూజా కార్యక్రమము డి.వి. సృజన గ్రూపు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును. 5 సంవత్సరముల నుండి 10 సంవత్సరముల లోపు వయసు గల ఆడపిల్లల పేర్లు క్రింది వారికి తెలుపవలెను. డిప్పు ద్వారా నవకన్యలను ఎంపిక చేయబడును. సంప్రదించవలసిన మొబైల్ నెంబరు: 9492401001,9642611083. ఈ నెంబర్లను సంప్రదించగలరు. ప్రతిరోజు సాయంత్రం వాసవి ఫంక్షన్ హాలు నందు కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహమునకు 10 రోజులు వివిధ రకాల అలంకారములు నిర్వహించబడును.15 వ తేదీ ఆదివారం మూకాంబిక అమ్మవారి అలంకారము,16 వ తేదీ సోమవారం శ్రీశైల భ్రమరాంబిక అమ్మవారి అలంకారము, 17 వ తేదీ మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర అమ్మవారి అలంకారము,18 వ తేదీ బుధవారం శ్రీ అనంతపద్మనాభస్వామి, లక్ష్మీ అమ్మవారి అలంకారము, 19 వ తేదీ గురువారం శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారము, 20 వ తేదీ శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం,21 వ తేదీ శనివారం అరుల్ మిగు భువనేశ్వరి దేవి అలంకారము, 22 వ తేదీ ఆదివారము శ్రీ దుర్గా దేవి అలంకారము, 23 వ తేదీ సోమవారము శ్రీ వాసవి మాత అలంకారము లు నిర్వహించబడును. పై పూజా కార్యక్రమాలన్నింటికీ ఆర్యవైశ్య కుటుంబీకులందరూ పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాద వితరణములను స్వీకరించవలెనని ఆర్యవైశ్య సంఘం కోరారు. నేటి ఉదయము 8.16 ని.లకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య పతాకావిష్కరణ నిర్వహించబడును. నాగెళ్ళ రాజగోపాల్ సేవా రత్న అవార్డు గ్రహీత, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుల వారిచే ఆర్యవైశ్య పతాకావిష్కరణ, ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం గావించెదరు. అలంకారములు శ్రీ వాసవి పూజా సమితి వారిచే నిర్వహించబడును. ప్రతిరోజు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కే.ఎల్. లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించబడును.




## ఎస్సై రాత పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డి ఐ జి, ఎస్పీ.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 విభారె న్యూస్.ఎస్ ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.మొత్తం 8,521 మంది అభ్యర్థులకు గాను 8,396 మంది అభ్యర్థులు హాజరు.2 రోజుల పాటు (అక్టోబర్ 14, అక్టోబర్ 15) జరగనున్న ఎస్ ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు కర్నూలులోని 14 పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. శనివారం కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్,జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ లతో పాటు అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఐపియస్,కర్నూలు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఐపియస్ లు సంయుక్తంగా కర్నూలు కేంద్రంలోని ఈ క్రింది 14 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రాలు ... 14.1) సెంటర్ ఏ- సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు .2) సెంటర్ – బి సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు.3) సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ ఇంగ్లీష్ స్కూల్ – సుంకేసుల రోడ్ – కర్నూలు.4) మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ ?(ఏ ? క్యాంప్),కర్నూలు,5) కె.వి.ఆర్.ప్రభుత్వ కాలేజ్ ఫర్ ఉమెన్ – రైల్వే స్టేషన్ రోడ్,కర్నూలు, 6) ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్), కోట్ల సర్కిల్ – కర్నూలు 7) బృందావన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,సైన్స్ ? పెద్ద టేకూరు ? కర్నూలు8) అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ? దూపాడు ? కర్నూలు. 9)డా. కెవి సుబ్బారెడ్డి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు ? కర్నూలు. 10)రాయలసీమ యూనివర్సిటి కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ ? నంద్యాల రోడ్ – కర్నూలు. 11) సెంటర్ – ఏ జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ ? కర్నూలు.12) సెంటర్ – బి,జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ ? కర్నూలు.13)జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ? నందికొట్కూర్ రోడ్ ? కర్నూలు. 14)రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ ? నందికోట్కూరు రోడ్ ? కర్నూలు.ఈ పరీక్ష కేంద్రాలలో పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష జరుగుతున్న తీరును, పకడ్బందీ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును పరిశీలించారు.మొదటి రోజు అక్టోబర్ 14 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు (పేపర్–ఎ),మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్ ఎఎ ) జరిగింది.ఆయా రూట్ లలో,స్ట్రాంగ్ రూమ్ లు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టారు.కర్నూలు లోని 14 పరీక్ష కేంద్రాలలో మొత్తం హాజరు కావల్సిన వారు 8,521 మంది అభ్యర్థులు.(పురుష అభ్యర్థులు 7,644 , మహిళా అభ్యర్థులు 877 ) హాజరైన వారు...8,396 మంది అభ్యర్థులు.(పురుష అభ్యర్థులు 7,537, మహిళా అభ్యర్థులు 859).హాజరు కాని వారు... 125 మంది అభ్యర్థులు.(పురుష అభ్యర్దులు 107 మంది, 18 మంది మహిళా అభ్యర్దులు).

## అభ్యర్థుల ప్రకటనలో ఎటూ తేల్చుకోలేక పోతున్న హస్తం పార్టీ

ఇండోర్, అక్టోబర్ 14(ః ఏ ఎన్నికల్లో అయినా అభ్యర్థులను ప్రకటించే విషయంలో కాంగ్రెస్ బాగా వెనకబడుతుంది. చివరి రోజు వరకు సస్పెన్స్ కొనసాగుతోంది. తెలంగాణ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటనలో



ఇప్పుడు హస్తం పార్టీ మల్లగుల్లాలు పడుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ వేగం పుంజుకోలేదు. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే తొలి లిస్టు విడుదల చేయాల్సి వుంది. కానీ అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ ఓ నిర్ణయానికి రాలేకపోతున్నట్టు సమాచారం. టికెట్ రానివాళ్లు పార్టీ మారే అవకాశాలుంటాయని, ఇలాంటి వాళ్లను బుజ్జగించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం నుంచి ఆదేశాలు జారీ అయినట్టు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ఒకే దఫాలో అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా ప్రచారంలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ మాత్రం ఇంకా తన గెలుపు గుర్రాలను అధికారికంగా ప్రకటించలేకపోతోంది. మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు, ఇంకా అనేక ఈక్వేషన్స్ టీ కాంగ్రెస్ పార్టీ ముందున్నాయి. అవన్నీ తేలితే గానీ అభ్యర్థుల ప్రకటన ఉండదు.

## తెలుగు బంధువు అవార్డుకు సోమన్న ఎంపిక



పెద్దకడబూరు అక్టోబరు14 (విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని కంబదహాళ్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న ప్రతిష్టాత్మక “తెలుగు బంధువు” అవార్డుకు ఎంపికయ్యారు. బాలసాహిత్యవేత్త సోమన్నను వారి విశేష తెలుగు సాహితీ కృషిగాను, అనతి కాలంలో 43 పుస్తకాలు వ్రాసి ముద్రించి నందుకుగాను హైదరాబాద్ లోని తెలుగు అభివృద్ధి సమితి అధ్యక్షులు మేక రవీంద్ర ఆదివారం గూగుల్ మీట్ లో అందజేయనున్నారు. ‘ అవార్డును

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



మంత్రాలయం, అక్టోబర్,14, (విభారే న్యూస్ ):రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని 52బసాపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ చంద్ర శేఖర్, సర్వేయర్ అబ్దుల్ వాహీద్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రైతులు తమ పోలాలకు సంబంధించిన అడంగల్, పాస్ పుస్తకాల కోరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏమైన సందేహాలు ఉంటే నేరుగా గ్రామ వార్డు సచివాలయంలో సంప్రదింపులు జరిపాలన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి...

- సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి
- టేస్టీ బౌల్ రెస్టారెంట్ అధ్వర్యంలో క్రికెట్ పోటీలు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 14 విభారె న్యూస్.క్రీడలు మానసిక ఉల్లాసం ఇస్తుందని ప్రముఖ సినీ నిర్మాత,వైసిపి నాయకుడు అగ్రహారం నాగిరెడ్డి అన్నారు.శనివారం పట్టణం లోని టేస్టీ బౌల్ రెస్టారెంట్ నిర్వాహకులు, క్రికెటర్ అగ్రహారం విజయ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మిగనూరు ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ స్థానిక వీవర్స్ కాలని గ్రౌండ్ లో ప్రారంభమయ్యాయి. క్రీడలు ను సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి ,వైసిపి నాయకులు అగ్రహారం వీరారెడ్డి, వగరూరు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాసనాయుడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా వైపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను 10 రోజుల పాటు నిర్వహిస్తాం.ఇందులో గెలిచిన వారికి సీల్డ్ తో నగదు బహుమతులు అందజేస్తాం. స్నేహభావం ,క్రీడ స్ఫూర్తి తో అడాలని అన్నారు. క్రీడాకారులు ఇటువంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అగ్రహారం రామి రెడ్డి, టేస్టీ బౌల్ యజమాని,అగ్రహారం వినోద్ రెడ్డి,ఇరు జట్ల కెప్టెన్లు అగ్రహారం విజయ్ కుమార్ రెడ్డి, తట్టే అనిల్ కుమార్, పాత్రికేయులు శరత్ కుమార్,రజాక్,క్రీడాకారుడు నారాయణ,పాల్గొన్నారు.

## ఈ నెల19న ముఖ్యమంత్రి వైయస్ జగన్

ఎమ్మిగనూరుకు రాక. – స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్

ఎమ్మిగనూరు అక్టోబర్ 14 విభారె న్యూస్.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు ఈనెల 19వ తేదీన రానున్నారు. నియోజకవర్గానికి మొట్ట మొదటిసారిగా వైయస్ఆర్ చేయూత పథకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారు. కార్యక్రమం ఏర్పాట్లను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి వీవర్స్ కాలనీ మైదానం సభ స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాను.

- జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు.




కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 విభారె న్యూస్. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ ఇంతకాలం సహకరించిన మీడియా మిత్రులకు కార్యవర్గ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు,కార్యాలయ సిబ్బందికి అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని అఖిల భారత కాంగ్రెస్ కమిటి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వారు జిల్లా అధ్యక్షుని మారుస్తూ ఇతర వ్యక్తిని నియమించారని పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నానని ఇంతకాలం పార్టీని బలోపేతం చేశామని జిల్లాలో పార్టీ రూపురేఖలు మార్చామని రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యక్రమాలు చేపట్టిందని అధిష్టానం ఆదేశాలు పాటించడమే కాంగ్రెస్ కార్యకర్త లక్షణమనీ కాబట్టి పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఆమోదిస్తూ ఇంతకాలం నాకు సహకరించినందుకు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని పార్టీ ఆదేశాలను శిరసావహిస్తానని పార్టీ నిర్ణయం మేరకు నడుచుకుంటానని తెలియజేశారు. నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో ఎం సుధాకర్ బాబు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిసిసి ఉపాధ్యక్షులుగా నియమించడమైనది. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాద్రి బాషా డిసిసి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆంధ్ర మాదిగల రాయలసీమ సదస్సు.



కర్నూలు అక్టోబర్ 14 విభారె న్యూస్.నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం అనేక బిల్లులను ఆమోదించినారు. కానీ మాదిగలకు బిజెపి ప్రభుత్వం వర్గీకరణ విషయంలో మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మార్పీఎస్ రాయలసీమ సదస్సులు దశలవారీగా వివిధ జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మాదిగల సంక్షేమ అభివృద్ధికై పాటుపడాలని వారు కోరారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు అయినా పార్లమెంట్ అయినా చట్టబద్ధత కల్పించాలన్నారు చివరికి సుప్రీంకోర్టు అయిన రాష్ట్ర ప్రభుత్వం అయినా ఇరువురు ఆలోచించి మాదిగలకు న్యాయం చేయాలని,ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగలకు పెద్దపీట వేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ పులికొండ మాదిగ కర్నూలు జిల్లా కో కన్వీనర్ చిన్న అంజి మాదిగ రాష్ట్ర కో కన్వీనర్ తిరుపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు రాజు మాదిగ రంగస్వామి మాదిగ నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా కే బాబురావు.

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 విభారె న్యూస్. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా కే బాబు రావు ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కెసి వేణు గోపాల్ ఆంధ్రప్రదేశ్ నందలి వివిధ జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించారు.అందులో భాగంగా నంద్యాల జిల్లాకు జే లక్ష్మి నరసింహ యాదవ్ ను తిరిగి రెండవసారి కర్నూల్ జిల్లాకు కే బాబురావు ని నూతనంగా నియమించడం జరిగినది. బాబు రావు ప్రస్తుతం మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిగా పనిచేయుచున్నారు.



# నేటి నుండి మల్లన్న ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభము.

శ్రీశైలం అక్టోబర్ 14 విభారె న్యూస్.ఈ నెల 15 నుండి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి.తొమ్మిదిరోజులపాటు అత్యంతవైభవంగా నిర్వహించబడే ఈ దసరా మహోత్సవాలు 24వ తేదీతో ముగియనున్నాయి. భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా గంగాధర మండపం వద్ద ఎల్.ఈ.డి స్క్రీనును ఏర్పాటు చేయడం జరిగింది.ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీస్వామివారికి విశేష అర్చనలు, అమ్మవారికి ప్రత్యేకపూజలు, రుద్రయాగం,చండీయాగం, అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, స్వామి అమ్మవార్లకు వివిధ వాహనసేవలు, లోకకల్యాణం కోసం జపపారాయణలు నిర్వహించబడుతాయి.ఈ ఉత్సవాలకు నాందిగా నేటి ఉదయము (15.10.2023) ఉదయం 9.00 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాల ప్రవేశం చేసి గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనము, దీక్షాసంకల్పం, కంకణ పూజ, ఋత్విగ్వరణం. కంకణపూజ, కంకణధారణ జరిపించబడుతాయి.తరువాత అమ్మవారి యాగశాలలో అఖండస్థాపన, వాస్తుపూజ, వాస్తు హోమం, నవగ్రహ మండపారాధన,చండి కలశస్థాపనము,చతుర్వేద పారాయణలు,విశేష కుంకుమార్చనలు,గణపతి పంచాక్షరీ, సుబ్రహ్మణ్య, బాల, నవగ్రహ జపానుష్టాలు, సూర్యనమస్కారాలు, కుంకుమార్చనలు, కుమారి పూజలు నిర్వహించబడుతాయి. అదేవిధంగా 10.00 గంటలకు శ్రీస్వామివారి యాగశాలలో యాగశాల ప్రవేశం చేసి శివసంకల్పం,గణపతిపూజ, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధనలు, రుద్రకలశస్థాపన, స్వామివారికి మహాన్యాస ఏకాదశరుద్రాభిషేకం, మధ్యాహ్నకాలార్చనలు, మహానివేదనలు జరిపించబడుతాయి. ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం నుండి అంకురార్పణ,అగ్నిప్రతిష్టాపన, రుద్రహోమం, శ్రీ అమ్మవారికి నవావరణార్చన, కుంకుమార్చనలు జరుగుతాయి.ఆ తరువాత రుద్రహోమం, చండీ హోమం జరిపించబడుతాయి. అనంతరం రాత్రి 7.00 గంటల నుండి సువాసినిపూజ, నీరాజనమంత్రపుష్పములు, మహదాశీర్వచనం, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలు జరిపించ బడుతాయి.కాగా ఈ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర వివిధ ప్రాంతాల నుండి సుమారు 50 మంది రిత్వికులను పిలిపించడం జరిగింది. దేవస్థానం అర్చకస్వాములు, వేదపండితులతో పాటు వీరు కూడా ఉత్సవ నిర్వహణలో పాల్గొంటున్నారు.నేటి ముఖ్య కార్యక్రమాలు: ఉదయం గం.9.00 ని.ల నుండి శ్రీ అమ్మవారి ఆలయ యాగశాల ప్రవేశం, వేదస్వస్తి, ఉత్సవసంకల్పం, గణపతిపూజ,కంకణపూజ, ఋత్విగ్వరణం,కంకణధారణ, పుణ్యాహవాచనం, అఖండదీపస్థాపన,వాస్తుపూజ,వాస్తు హోమం,మండపారాధన, చండీకల స్థాపన,శ్రీచక్రార్చన, నవగ్రహ జపాలు, చతుర్వేదపారాయణలు, చండీ సప్తశతి పారాయణ, మహావిద్యాపారాయణ, సూర్యనమస్కారాలు, నవావరణార్చన,విశేష కుంకుమార్చనలు, కుమారీ పూజలు. ఉదయం 9.30 నిమిషముల నుండి: శ్రీస్వామివారి ఆలయ యాగశాల ప్రవేశం వేదస్వస్తి, శివసంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, చండీశ్వరపూజ, కంకణపూజ, ఋత్విగ్వరణం, కంకణధారణ, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధన, రుద్రకలశస్థాపన, కలశర్చన, స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. ఉదయం 11:30 ని.లకు మధ్యాహ్నకాలార్చనలు, మహానివేదన.సాయంత్రం 5.00 గంటలకు:సాయంకాల పూజలు,గణపతి, రుద్ర, చండీ, లలితాపారాయణలు, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, నవావరణార్చనలు, సాయంత్రం 5.30 ని.లకు రుద్ర హోమం, చండీ హోమం, రాత్రి 6. గంటల 30 లకు శ్రీ అమ్మవారికి శైలపుత్రి అలంకారం - శ్రీ స్వామి అమ్మవార్లకు బృంగి వాహన సేవ, గ్రామోత్సవం, రాత్రి 9 గంటల నుండి కాలరాత్రి పూజ, సువాసినీ పూజ, నీరాజనం మంత్రపుష్పములు, అమ్మవారి ఆస్థాన సేవ.ఉత్సవాలలో విశేష అలంకారములు - వాహన సేవలు:15వ తేదీ ఆదివారం శైలపుత్రి అలంకారం, బృంగి వాహన సేవ, 16వ తేదీ సోమవారం బ్రహ్మచారిని అలంకారం, మయూర వాహన సేవ, 17 వ తేదీ మంగళవారం చంద్రఘంట అలంకారం, రావణ వాహన సేవ,18 వ తేదీ బుధవారం కుష్మాండదుర్గ అలంకారం, కైలాస వాహన సేవ, 19 వ తేదీ గురువారం స్కందమాత అలంకారం, శేష వాహన సేవ,20 వ తేదీ శుక్రవారం కాత్యాయని అలంకారం, హంస వాహన, పుష్ప పల్లకి సేవ, 21వ తేదీ శనివారం కాళరాత్రి అలంకారం, గజ వాహన సేవ, 22వ తేదీ ఆదివారం మహాగౌరీ అలంకారం నంది వాహన సేవ, 23వ తేదీ సోమవారం సిద్ధిధాయని అలంకారం, అశ్వ వాహన సేవ, 24వ తేదీ మంగళవారం భ్రమరాంబ దేవి (నిజాలంకరణ), నంది వాహన (ఆలయ ఉత్సవం) సేవ.

# పూజలకు అనుమతించకపోవడం అన్యాయం



మంత్రాలయం, అక్టోబర్ 14,(విభారే న్యూస్ ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతివా లేక వైసీపీ ఏజెంట్ వా అని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులను టీడీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చావిడి వెంకటేష్, ఎల్లారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. శనివారం టీడీపీ శ్రేణులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి దాదాపు 36 రోజులు గడిచాయని,జైల్లో చంద్రబాబు అనారోగ్యం కారణంగా, శ్రీ రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి చంద్రబాబు ఆరోగ్యం మెరుగు పడాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి టీడీపీ శ్రేణులతో కలిసి, శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం చేసుకునేందుకు శ్రీ మఠంకు వెళితే, అక్కడి మఠం అధికారులు పీఠాధిపతుల అనుమతి లేకుండా దర్శనానికి పంపించమని అన్నారని చెప్పారు. పీఠాధిపతి అనుమతి కోసం వెళితే వారు పట్టించుకోకుండా వెళ్లి పోవడం ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు వస్తే మఠం అధికారులు దగ్గరుండి గర్భగుడి ప్రత్యేక పూజలు, ప్రత్యేక దర్శనాలు చేయించి సకల మర్యాదలు చేస్తారని అన్నారు. టీడీపీ నాయకులు వెళితే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో వరదలు కారణంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పూర్తిగా నష్టపోయిన సమయంలో, టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి,అప్పటి టీడీపీ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణ మూర్తి సహకారంతో, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంకు సంబంధించిన దాదాపు రూ. 58 కోట్ల పన్నులను రద్దు చేయించి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పై ఉన్న భక్తిని వారు చాటుకున్నారని గుర్తు చేశారు. అయితే ఈ రోజు మీరు చంద్రబాబు అనారోగ్యం కారణంగా శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రత్యేక పూజలు కోసం ఆయన సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి వస్తే దర్శనానికి అనుమతిచక పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. భక్తులందరినీ సమానంగా చూడాల్సిన పీఠాధిపతి వైసీపీకి ఏజెంట్ గా పని చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని , అప్పుడు భారీ మూల్యం చెల్లించు కోవలసి వస్తుందని హితవు పలికారు. కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ త్ రెడ్డి, మాలపల్లి చంద్ర, విజయరామరెడ్డి, సూగురు భాస్కర్ రెడ్డి, జట్టి వీరేష్, వగరూరు అబ్దుల్, వట్టెప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు , యోబు, వనికిరి నాగరాజు, రవి, రామయ్య, లింగప్ప తదితర టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ల్యాప్‌టాప్స్, ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై ఆంక్షలు లేవు

దిగుమతులపై ఆంక్షలు విధించకూడదని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ,అక్టోబర్13: దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఈ వర్గానికి చెందిన మెషిన్ల దిగుమతిపై ఆంక్షలు విధిస్తున్నట్లు ఈ ఆగస్టులో ప్రకటించింది. అయితే ప్రస్తుతానికి ల్యాప్‌టాప్‌ల దిగుమతులపై ఎటువంటి ఆంక్షలు విధించకూడదని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మునుపటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.ల్యాప్‌టాప్స్ దిగుమతిదారులపై ప్రభుత్వం నిఘా ఉంచాలని కోరుకుంటోందని, అంతేకానీ ఎలాంటి నిషేధాలు విధించడం లేదని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం పరిశ్రమతో సంప్రదింపులు జరుపుతోందని, అక్టోబర్ చివరి నాటికి ల్యాప్‌టాప్ దిగుమతులపై కొత్త విధానాన్ని కేంద్రం ప్రకటిస్తుందని నివేదికలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా పాలసీని ప్రోత్సహిస్తోంది. భారతదేశంలోనే వివిధ రకాల ప్రొడక్ట్స్ తయారు చేసేలా బిజినెస్ ఇండస్ట్రీలకు ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఫలితంగా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు తమ ఉత్పత్తులను దేశంలో తయారు చేయడంతో పాటు అసెంబుల్ చేయడం ప్రారంభించాయి. ఇప్పుడు భారత్ నుంచి ఇతర దేశాలకు ఫోన్లు ఎగుమతి అవుతున్నాయి. చిప్‌మేకర్లు, సెమీకండక్టర్ తయారీ కంపెనీలు కూడా భారతదేశంలో తయారీ యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్‌లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో ఆంక్షలు విధించింది. పేర్కొన్న వస్తువులు భారత్‌కు ఇంపోర్ట్ చేయడానికి లైసెన్స్ తీసుకోవాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ( విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొంది. వినియోగానికి తీసుకొచ్చే ఉత్పత్తులను పరిమితుల నుంచి మినహాయించామని ప్రకటించింది. ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, పర్సనల్ కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్స్ దిగుమతుల విలువ ఈ ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొత్తం %వి%19.7 బిలియన్లుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే దిగుమతులు 6.25% పెరిగాయి. మొత్తం సరుకుల దిగుమతుల్లో ఎలక్ట్రానిక్స్ వాటా 7% నుంచి 10% వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఈ వస్తువులను దేశీయంగా ఉత్పత్తి చేయాలని భారత్ చూస్తోంది. అందుకే ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై పరిమితులు విధించింది. మన దేశంలో అమ్మడానికి, రీసేల్ చేయడానికి విదేశాల నుంచి తీసుకొచ్చే ఎలక్ట్రానిక్స్‌పై ఆంక్షలు ఉంటాయని, వ్యక్తిగత వినియోగానికి ఇతర దేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రొడక్ట్స్‌పై పరిమితులు ఉండవని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ స్పష్టం చేసింది. బ్యాగేజీ నిబంధనల ప్రకారం చేసుకునే దిగుమతులు కూడా ఈ పరిమితుల పరిధిలోకి రావని %ణ+ఖీ% నోటిఫికేషన్ తెలిపింది.అయితే ఈ నిర్ణయంపై పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య శాఖ కార్యదర్శి నుంచి తాజా ప్రకటన వచ్చింది. ఎలక్ట్రానిక్స్ దిగుమతికి లైసెన్స్ ఉండాలనే ఆంక్షలు లేవని, పరిశీలన మాత్రం కొనసాగుతుందని సునీల్ బర్త్వాల్ తెలిపారు.

# కే బాబురావు ఎన్నిక పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.



కర్నూలు అక్టోబర్ 14 విభారె న్యూస్.జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా కడితోట బాబురావు ఎన్నిక సందర్భంగా అభిమానులు నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం పెద్దకడబూరు మండలం కేంద్రంలోని హుస్సేన్ పీరా తాత కాంప్లెక్స్ నందు జిల్లా కార్యవర్గ సభ్యుడు కేజీ నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ మీడియా కోఆర్డినేటర్ బి అబ్రహం,మంత్రాలయం నియోజవర్గం కోఆర్డినేటర్ మల్లేష్, మండల నాయకులు ఆనంద్ రాజు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్లేష్ మాట్లాడుతూ నిన్నటి రోజున మంత్రాలయం నియోజవర్గం ఇన్చార్జి కే బాబురావు ని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా మా నాయకుడు కింద స్థాయి నుంచి ఏకంగా జిల్లా స్థాయికి ఎదగుడము ఎంతో సంతోషంగా ఉందని మరియు భారతదేశ ముద్దుబిడ్డ రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి, ప్రియాంక గాంధీకి,ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే గారికి, స్టేట్ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ కి, సి డబ్ల్యూ సి మెంబర్ డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి కి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాజుకి, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ కి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసి అధ్యక్షుడు బడేసాబ్, మండల మైనార్టీ అధ్యక్షుడు చాన్ పీరా, మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయం.

ఎమ్మిగనూరు అక్టోబర్ 14 విభారె న్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయం దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబైనది. భక్తాదులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రుల గు వలెనని ఆలయ పూజారి నాగరాజు భక్తాదులకు పిలుపునిచ్చారు.



## బాబుతో నేను భవిష్యత్తు గ్యారంటీ...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 14 బాబుతో, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు. శనివారం డోన్ పట్టణంలో 79,89 బూత్ లలో "బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మవరం మన్నే పెద్ద నాగిరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు. బూత్ నాయకులు: డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, కేబుల్ మురళీ, ఐటిడిపి మాబు హుసేన్, సతీష్. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు, రఘు, డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, పట్టణ కమిటీ నాయకులు, ఉడుములపాడు నాగేంద్ర , గంధం చరణ్, చిన్న ఆచారి, ఫిలిప్, షేక్షావలి, మదనగోపాల్ రెడ్డితదితరులు.

## గుర్తు తెలియని వాహనం ఢీ... వ్యక్తికి గాయాలు



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 14 ఓబులాపురం గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా డోన్ రుద్రాక్ష గుట్ట సమీపంలో వెనకనుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కాలు విరగడం, మరియు శరీరానికి రక్త గాయాలు అవ్వడంతో డోన్ ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.

## శ్రీశ్రీ దస్తగిరయ్య స్వామి 26న ఉరుసు మహోత్సవం



శ్రీశ్రీ దస్తగిరి స్వాముల వారి

ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రిక

అలువాల గ్రామము,

గోనెగండ్ల మండలం, కర్నూలు జిల్లా.

26-10-2023 గురువారం- గంధం

27-10-2023 శుక్రవారం - 'ఉరుసు'

గోనెగండ్ల అక్టోబర్ 14 విభారె న్యూస్ ప్రతినిధి :-గోనెగండ్ల మండల పరిధిలోని అలవాల గ్రామంలో శ్రీశ్రీ దస్తగిరయ్య స్వాములు వారి ఉరుసు 26న చాలా ఘనంగా జరగనుందని దర్గ పీఠాధిపతులు తెలిపారు. చిన్న మరి వీడు, పెద్ద నెల్లటూరు, చిన్ననాటూరు, వివిధ గ్రామాల నుండి వచ్చి దస్తగిరయ్య స్వాముల ఉరుసు మహోత్సవం చాలా ఘనంగా జరగనున్నట్లు పీఠాధిపతులు చెప్పారు. శ్రీవారి గంధ మహోత్సవం 26, 27న ,ఉరుసు మహోత్సవం జరుగునని అనంతరం భజన పోటీలు ఉంటాయన్నారు.

## నేటి నుండి ప్రారంభమైన శ్రీ సుంకులమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు.

ఎమ్మిగనూరు అక్టోబర్ 14 విభారె న్యూస్.స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాస శుద్ధ పాడ్యమి 15.10.2023 ఆదివారము నుండి శుద్ధ దశమి 23.10.2023 సోమవారము వరకు కన్నుల పండుగగా శరన్నవరాత్రి మహోత్సవములు జరుగును. ప్రతిరోజు ప్రాతః కాలంలోనే 3.00 గంటల నుండి పూజా కార్యక్రమములు, అభిషేకములు, అలంకారములు, వివిధ రకాల పూజలు అనంతరము మహా మంగళహారతి జరుగును. పూజ అనంతరము తీర్థ ప్రసాద వితరణము జరుగును. 22.102023 ఆదివారము దుర్గాష్టమిని పురస్కరించుకొని శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగును. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము జరుగును. భక్తాదులందరూ శ్రీ శ్రీ సుంకులమ్మ దేవిని దర్శించి కృపాకటాక్షములకు



పాత్రులై అష్టైశ్వర్యములు పొంది ధన, ధాన్య, వస్తురూపేన సహాయ సహకారాలు అందించి, ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆలయ పూజారి భక్తులకు విన్నవించారు. పై పూజా కార్యక్రమాలన్నీ వంశ పారంపర్య పూజారి నాగరాజు కుటుంబీకులచే నిర్వహించబడును. పూజారి నాగరాజు సెల్ నెంబరు: 9032874220.

# హామీ ఇచ్చిన ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి...

### జి పి యస్ విధానం ఎంత మాత్రమూ ఆమోద యోగ్యం కాదు - యుటిఎఫ్



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 14 ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని దాని స్థానంలో ఎలాంటి విధానాన్ని అంగీకరించేది లేదని యుటిఎఫ్ ప్యాపిలి మండల అధ్యక్షులు కృష్ణా నాయక్,ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా నాయకులు అబ్దుల్ లతీఫ్ పేర్కొన్నారు. గ్యారంటెడ్ పెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 సెప్టెంబర్1వ తేదీ కంటే ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి తక్షణమే పాత పెన్షన్ అమలు చేయాలని అక్టోబర్ 12 వ తేదీ నుండి ఒక వారం రోజుల పాటు పోస్టు కార్డ్ ఉద్యమం చేపట్టడం జరుగుతోందని అందులో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలని ముఖ్యమంత్రి కి పోస్టు కార్డులు వ్రాశారని తెలిపారు.దేశ వ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకుంటూ ఉంటే మాట ఇచ్చిన మన ముఖ్యమంత్రి మాత్రం ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చని జి పి యస్ విధానాన్ని తీసుకొని రావడం విచారకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 3 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేసే పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని లేనిపక్షంలో కలసి వచ్చే అన్ని సంఘాలను కలుపుకొని పోయి భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు వ్రాసిన పోస్టు కార్డు లను డోన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ నుండి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు శివ శంకరయ్య,జిల్లా కౌన్సిలర్లు బొజ్జన్న,అంజనప్ప,చంద్ర మోహన్,మండల సహాధ్యక్షులు రమేష్ నాయుడు,మండల కార్యదర్శి రాజశేఖర్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రాజెక్టుల సదస్సును జయప్రదం చేయండి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 14:-. కృష్ణా జలాల పునః పంపిణీ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం అంశంపైఅక్టోబర్ 18న కడప లో రాష్ట్ర సధస్సును జయప్రదం చేయండి అని అన్నారు .కృష్ణా జలాల పునః పంపిణీ చేస్తూ గజట్ నోటిఫికేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాయలసీమపై ప్రభావం అంశంపై ఈనెల 18న కడపలో జరుగు రాష్ట్ర ప్రాజెక్టుల సదస్సును జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ జి సోమన్న. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిని పున పంపిణీ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం కలిగించే బిజెపి కుట్రలను తిప్పి కొట్టి, వైసిపి చేతగానితనాన్ని నిరసించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జలనీటి ప్రాజెక్టులపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అంశాలపై అక్టోబర్ 18 తేదీ కడపలో జరుగు రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్డాక్టర్ ఎన్ తులసిరెడ్డి. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు ఈశ్వరయ్య. రామచంద్రయ్య. హరినాథ్ రెడ్డి.జగదీష్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# 32వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు....





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 14 నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 32వ రోజు ప్యాపిలి మండలం, బోంచెర్వుపల్లె గ్రామ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలిపారు. దీక్ష లో కూర్చున్నా వారు:శ్రీరాములు, ఐటిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షులు సురేంద్రనాథ్ చౌదరి, వెంకటేష్ చౌదరి, నారాయణ స్వామి, సూరి, ఆది, వెంకటరాముడు, శ్రీను, కమలాకర్, ఆలా నరసింహులు, కంబగిరి స్వామి, వెంకటేష్ నాయక్, రవితేజ నాయక్, మేకల రవి, కంబగిరి రాముడు, కిట్టు, సుధాకర్, మోహన్, బాల శంకర్, కైర భాస్కర్, సుధాకర్, వెంకటేష్, చంటి నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్, కంబగిరి రాముడు, కమలాపురం నాగరాజు, విజయ్, మహేష్, వెంకట సుబ్బయ్య, తిరుపతి, శివరాముడు, పవన్, వేంకటేశ్వర్లు, వెంకటరాముడు, రామకృష్ణ, పవన్ నాయక్, చైతన్య, తిమ్మయ్య.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు హుస్సేన్ పీరా, గోవిందరెడ్డి, కౌలుపల్లె మనోహర్ రెడ్డి, బురుగుల వెంకటేష్, సీతమ్మ తాండా రవీంద్ర నాయక్.

# భారత్‌లో పెరిగిన కుబేరులు..టాప్‌లో మళ్లీ అంబానీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : భారత్‌లో సామాన్యులు ఆదాయాలు లేక.. అధిక ధరలతో విలవిలలాడుతోంటే.. మరోవైపు కుబేరులు మాత్రం ఊహించని రీతిలో పెరిగిపోతున్నారు. సంఖ్యా, ఆదాయ పరంగాను భారీగా పెరిగారు. ఏటేటా వేల కోట్లు పోగేసుకుంటున్నారు. ఈ వారం మొదట్లో విడుదలైన '360 వన్ వెల్త్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ -2023 నివేదికలో ఈ విషయం వెల్లడయింది. ఆగస్టు 30 నాటి సంపద ఆధారంగా దేశ వ్యాప్తంగా 1,319 మందితో కూడిన ధనవంతుల జాబితాను హురున్ విడుదల చేసింది. లిస్టెడ్ కంపెనీల షేర్ ఆధారంగా, అన్‌లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి ఇన్వెస్టర్ రౌండ్‌ల విలువ ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. హురున్ రిపోర్ట్ ప్రకారం.. భారత్‌లో గత ఏడాది కాలంలో ప్రతి మూడు వారాలకు ఇద్దరు బిలియనీర్లు పుట్టుకొచ్చారు.ప్రస్తుతం దేశంలో 259 మంది బిలియనీర్లు ఉన్నారు. గత 12 ఏళ్లలో ఈ సంఖ్య 4.4 రెట్లు పెరిగింది. హురున్ జాబితాలో ఉన్నవారిలో 51 మంది సంపద వార్షిక ప్రాతిపదికన రెండింతలు పెరిగింది. గతేడాదిలో ప్రతీ 10 మందిలో ఎనిమిది మంది ఆదాయాలు పెరిగాయి. ఈ జాబితాలో గౌతం అదానీని అధిగమించి రిలయన్స్ ఇండిస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ అగ్రస్థానానికి చేరుకున్నారు. దీంతో భారత్‌లో మళ్లీ అత్యంత ధనవంతుడిగా అంబానీ నిలిచారు. అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతం అదానీ సంపదకు హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బ కొట్టింది. దాని ఫలితమే అదానీకి ఈ పరిస్థితి వచ్చింది. ఆయన సంపద 57 శాతం పతనమై రూ.4.74 లక్షల కోట్లకు పడిపోయింది. ప్రస్తుత ఏడాదిలో ముకేష్ అంబానీ సంపద రెండు శాతం పెరిగి రూ.8.08 లక్షల కోట్లకు చేరింది. హురున్ జాబితాలో సీరం ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సైరస్ పూనావాలా దేశంలో మూడో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. గతేడాది పోలిస్తే ఆయన సంపద 36 శాతం ఎగిసి రూ.2.78 లక్షల కోట్లకు చేరింది. తర్వాత హెచ్‌సిఎల్ టెక్‌కు చెందిన శివ్ నాడార్ సంపద 23 శాతం ఎగబాకి రూ.2.28 లక్షల కోట్లకు పెరగడంతో ఆయన నాలుగో స్థానంలో నిలిచారు. తర్వాత స్థానాల్లో గోపిచంద్ హిందుజా, దిలీప్ సంఘ్వీ, లక్ష్మి నివాస్ మిట్టల్, రాధాకృష్ణన్ దమానీ, కుమార్ మంగళం బిర్లా, నీరజ్ బజాజ్ నిలిచారు. బైజూస్ అధినేత రవీంద్రన్‌కు ఈ దఫా జాబితాలో చోటు దక్కలేదు.

## చిన్న చెరువు టూరిస్ట్ రెస్టారెంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 14:-చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి దసరా పండుగ లోపు పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గ్రీన్ కో ప్రతినిధులను సూచించారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ వద్ద గ్రీన్ కో ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే రీతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి దసరా పండుగ లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గ్రీన్ కో ప్రతినిధులను సూచించారు. రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచిన మోటార్ బోట్లు, ఫెడల్ బోట్లను కలెక్టర్ పరిశీలించారు. చిన్న చెరువు రెస్టారెంట్లో జరుగుతున్న పనుల ప్రగతిపై జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణ కలెక్టర్ కు నివేదించారు.

## తారాపురం శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని అక్రమ కేసు నుంచి బయటకు రావాలని ప్రత్యేక పూజలు పాలకుర్తి





తిక్కారెడ్డి, పెద్దకడబూరు అక్టోబరు 14 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలం తారపురము గ్రామంలో వెలసిన గిడ్డ అంజినేయా స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అక్రమ అరెస్టుతో జైల్లో ఉండడం ప్రపంచం మొత్తం బాధపడుతుందని జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి బాగా లేకున్నప్పటికీ అధికార పార్టీ వైసీపీ నేతలు హేళనగా మాట్లాడడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని ఆదోని నియోజకవర్గం తెదేపా బాధ్యులు మీనాక్షి నాయుడు అన్నారు వారు పెద్దకడబూరు మండలం తారాపురం లో వెలసిన ఆంజనేయ స్వామి ని దర్శించుకుని చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని అక్రమ కేసు నుంచి బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అక్రమాలు అవినీతి గురించి చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు గురించి తెలియజేస్తామని అలాగే మంగళవారం 17 వ తేదీ సాయంత్రం 3 గంటల నుండి కర్నూల్ జిల్లాలో యస్ టి, బి సి కళాశాల నుండి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు శాంతియుత ర్యాలీని కూడా మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, ఉమాపతి నాయుడు, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, మధుసూదన్ రెడ్డి, కురువ మల్లికార్జున, ఆర్ టి ఎస్ కన్వీనర్ దశరధి రాముడు, మీసేవ ఆంజనేయులు, తలారి అంజి, మహాదేవ, నరసన్న తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**